## భారీ వర్షాల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలి : సీపీ

సుబేదారి, జూలై 20 : భారీ వర్షాల వల్ల చెరువులు, కుంటలు, వాగులు పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో పోలీసు అధికారులు అందుబాటులో ఉండి వరద నీటిని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సీపీ అంబర్ కిశోర్ ఝా ఆదేశాలు జారీ చేశారు. వరంగల్ నగరంలో ముంపునకు గురయ్యే కాలనీల్లో ముందుస్తు చర్యలు తీసుకోవాలని, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నాక్లయింట్ అయిన శ్రీ మంచాల అశ్విన్ S/o. చిరంజీవి, వయస్సు: 36 సం॥లు, వృత్తి: వ్యాపారం, నివాసము ఇంటి నెం. 11-22-493, కాశీబుగ్గ వరంగల్ జిల్లా గారు, వరంగల్ జిల్లా మరియు మండలం, లక్ష్మీపురం గ్రామంలోగల సాయిఅమ్మ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ విస్తీర్ణం 1347 చ.అడుగుల గల ప్లాట్ నెం. 501 యొక్క అసలైన శ్రీ ముసిపట్ల నరేష్ S/o. నరేందర్ గారి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ముసిపట్ల నరేందర్ S/o. వెంకటనారాయణ, నివాసము ఇంటి నెం. 17-7-184, ఉర్సు, కరీమాబాద్, వరంగల్ జిల్లా గారితో విక్రయ ఒప్పందం ఏర్పరచుకొని కొంత విక్రయ ధనం ఇవ్వడం జరిగింది. ఇట్టి భూమి రిజిస్ట్రేషన్ చేసుకోనుటకు ముందు ఈ ప్రకటన ద్వారా తెలుపునది ఏమనగా, ఎవ్వరికైనా ఈ భూమిపై హక్కు లేదా ఇతరాత్ర ఎట్టి అభ్యంతరమున్నచో (చట్టపరమైన) ఈ ప్రకటన జారీ చేసిన (7) ఏడు రోజులలో ఆధారములతో ఈ క్రింది అడ్రసులో తెలుపగలరు. గడువు లోపల ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలు రానిచోల అట్టి భూమి సక్రమమే అని తలచి నాక్లయింటు తన పేరున రిజిస్ట్రేషన్ దస్తావేజు చేయించుకొందురు.

**భూమిహద్దులు:** తూర్పు: కారిడార్,, పడమర: ఓపెన్ టూ స్కై మరియు ప్లాట్ నెం.502, ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఓపెన్ టూ స్కై.

(నాక్లయింటు ఆదేశానుసారం జారీచేయనైనది)

సం/- **మాచెర్ల మేఘనాథ్** MCA, LL.M
న్యాయవాది, H.No.: 18-4-4/1/A,
ఉర్సు-చమన్, కరీమాబాద్, వరంగల్.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నా యొక్క క్లయింట్ శ్రీమతి డి. ప్రీతి గారికి షేర్ ఉన్నటువంటి స్థిరాస్తి హౌస్ మరియు ఓపెన్ ప్లేస్ GWMC H.No. 1-1-266 విస్తీర్ణం 342.22 చ.గజాలు లేక 286.098 చ.మీటర్స్ ఇట్టి గ్రౌండ్ ఫ్లోర్ ఏరియా 1165.00 Sft ఫస్ట్ ఫ్లోర్ ఏరియా 1240.00 Sft మరియు సెకండ్ ఫ్లోర్ ఏరియా 1240.00 Sft ఆఫ్ ప్రశాంత్ నగర్, వడ్డేపల్లి, హనుమకొండ టౌన్ & జిల్లా, GWMC వరంగల్, ఇట్టి స్థిరాస్తి నా యొక్క క్లయింట్‌కి వారసత్వంగా వచ్చింది ఇట్టి స్థిరాస్తిని నా క్లయింట్ యొక్క తల్లిదండ్రులు మరియు అన్న గారు అయిన శ్రీ కాసుపటి @ వడ్డేమని కృష్ణ, శ్రీమతి వెలుపుకొండ మేరీ మరియు శ్రీ రవితేజ వడ్డేమని గార్లు అమ్ముడానికి ప్రయత్నం చేస్తున్నారు కావున వారిపై నా యొక్క క్లయింట్ సివిల్ దావా వేసింది అట్టి కేసు నంబర్ O.S.No. 1128/2023 ఇట్టి కేసు 9వ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ హనుమకొండలో ఉంది కావున ఇట్టి స్థిరాస్తిని వారికి అమ్ముడానికి ఎలాంటి హక్కు లేదు కావున ఇట్టి స్థిరాస్తిని ఎవ్వరైన కొన్న యెడల అది చెల్లనేరది మరియు వారిపై చట్ట రీత్యా చర్య తీసుకొనబడును.

**SCHEDULE PROPERTY**

All that part and parcel of land of the House portion of the suit Schedule Property is a Residential house with open Place corresponding GWMC bearing H.No.1-1-266, constructed area plus open area total land to an extent of 342.00 Sq. Yards or 286.098 Sq. Mtrs. With its RCC Ground Floor plinth area 1165.00 Sft, RCC First Floor Plinth area upto Slab Level of 1240.00 Sft, and RCC Second Floor Plinth area upto Slab level of 1240.00 Sft,Situated at Prashanth Nagar,Waddepally, Water Tank Storage, Hanumakonda Town & District within the limits of GWMC, Warangal. **BOUNDARIES East :** Plot of P.V.Narayana Reddy, **West :** Plot of Murali Krishna **North :** 40' Feet Road, **South :** Plot of K Upendra

Sd/- **MIRIYALA VENU,** Advocate
Hanumakonda Cell No.8309310490

## 23న ఎల్ ఈడీ లైట్ల తయారీపై వర్క్‌షాప్

హనుమకొండ చౌరస్తా, జూలై 20 : నేషనల్ గ్రీన్‌కార్ప్స్(ఎన్జీసీ) ఆధ్వర్యంలో ఎల్ఈడీ ట్యూబ్‌లైట్ తయారీపై 23న కేయూ రోడ్డులోని రెడ్డికాలనీ వికాస్ హైస్కూల్‌లో వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు డీఈవో వాసంతి, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసస్వామి తెలిపారు. ప్రతి ఎన్జీసీ ఎకో క్లబ్ పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు ఉపాధ్యాయులతో పాటు 150 మంది విద్యార్థులు 8, 9వ తరగతులు, 50 మంది ఉపాధ్యాయులు ఈ వర్క్‌షాపులో పాల్గొంటారన్నారు. ఇందులో విద్యార్థులు సొంతంగా ఎల్ఈడీ ట్యూబ్‌లైట్లను (సుమారు 2 అడుగులు) తయారు చేసి ఇంటికి తీసుకెళ్లవచ్చని, అలాగే,కంపోస్ట్ పిట్ విధానాలపై సెషన్ ఉంటుందన్నారు. విద్యార్థులు ఉదయం 9:30 గంటలకు రిజిస్ట్రేషన్ చేసుకుని పాల్గొనాల్సి ఉంటుందని, వీరికి ఎన్జీసీ విభాగం వారు ప్రయాణ భత్యం చెల్లిస్తారని వారు తెలిపారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Naddunuri Prashanth. S/o: Sarajah, Age: 25 years. Occ: Student, R/o: H.No. 6-177, Guduru village Kamalapur mandal of Warangal Urban dist (Presently now Hanamakonda dist) by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale disputes etc, shall agreements Court Attachment, court be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

**SCHEDULE OF THE PROPERTY**

In Kamalapur village, the survey number 848, a vacant house place to an extent of 181.50 Square yards its equivalent to an extent of 151.73 Square meters, within the boundaries
**East:** Vendor Land,
**West:** Vendor Land,
**North:** Plot of Esampally Yakub,
**South:** Road,
Is situated at Kamalapur village and mandal of Hanamakonda dist
Date: 18-07-2024

Sd/- **G.LAXMANA MURTHY**
Advocate, Huzurabad
Cell: 9440389866

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**సెప్టిక్ ట్యాంక్ క్లీనర్**

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

**RENT/ LEASE**

★కమర్షియల్ బిల్డింగ్ Rent/ Lease కు ఇవ్వబడును. హనుమకొండలోని అలాంకర్ జంక్షన్ శరత్ హాస్పిటల్ లేన్‌లో HP Gas ప్రక్కన G+4, Each Flore 1550 Sq.Ft with కమ్మర్షియల్ లిఫ్ట్. సంప్ర: 9440505062.
NTW-318972

**PLOT FOR SALE**

★వరంగల్ హైవేలోని ఆలేరు-కొలనుపాకలో ఓపెన్ ప్లాట్లు మరియు ఫార్మ్‌ల్యాండ్ ప్లాట్లు అమ్మబడును. సాగర్ హైవేలో ఇండస్ట్రియల్ ఏరియాగా అభివృద్ధి చెందుతున్న యాచారంనందు ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ & క్లియర్ టైటిల్. Ph: 7989747927.
NT-325882

★YTDA Final Approved 92 Acres Mega Venture @ Bhuvanagiri Town Open Plots for Sale. Opp: Viver Hotel & Collectorate Building 100, 60, 40, 30 All CC Roads & Beautiful Parks, Avenue Plantation, Bank Loans AVL. 9949997199 / 9440415567 / 9866863131.
NT-327684

**WANTED**

★కేంద్ర ప్రభుత్వం సంస్థ LIC యొక్క SBA Officeలో పని చేయుటకు Office Assistant (Female Above 21 Yrs.) కావలెను. (అ: డిగ్రీ ఆపైన M/F). సంప్ర: 9440120885, 8341666341.
NTW-00

**HEALTH CARE**

★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం, క్యాన్సర్ పేషెంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును. సంప్ర: 6281476205, 9440325526
KMM-11867

**CHANGE OF NAME**

★I, **RAFIYA BEGUM, W/o. MOHAMMED MAHABOOB,** R/o. H.No. 11-23-1794, Ekashila Nagar, LB Nagar, Warangal Dist.-506002, T.S., India, have Changed my name to **RAFIYA** and solemnly declare.
NTW-00

**CHANGE OF NAME**

★I, the undersigned **POLU SHANKARAIAH** (New Name), previously called **POLU SHANKAR** (Old Name), R/o. H.No, 11-12-554, O-City, Near Venkatrama Theater, Warangal Dist. 506002. T.S., India, and solemnly declare.
NTW-17160

**OLD AGE HOME**

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# భద్రకాళీ ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాల కూల్చివేత

**హైకోర్టు ఆదేశాలతో చేపట్టిన బల్దియా అధికారులు**

వరంగల్, జూలై 29 : భద్రకాళీ చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతంలో చేపట్టిన నిర్మాణాలను బల్దియా, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పోలీసుల సహకారంతో కూల్చివేశారు. శనివారం తెల్లవారుజాము నుంచి అధికారులు కూల్చివేతలను చేపట్టారు. నెల రోజుల కిత్రం నగరంలోని చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిపై బల్దియా, ఇరిగేషన్ అధికారులు సర్వే నిర్వహించారు. ఈ ప్రాంతంలో చేపట్టిన నిర్మాణాలకు బల్దియా అధికారులు నోటీసులు జారీ చేశారు. ఇక్కడ అక్రమ నిర్మాణాలను తొలగించాలన్న హైకోర్టు ఆదేశాలతో బల్దియా అధికారులు భద్రకాళీ చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతంలోని నిర్మాణాలను కూల్చివేశారు. పద్మాక్షి బైపాస్ రోడ్డు జయ నర్సింగ్ కాలేజీ నుంచి భద్రకాళీ బండ్ వరకు, హంటర్ రోడ్డులోని బొందివాగు నుంచి సంతోషిమాత కాలనీ వరకు ఎఫ్‌టీఎల్ పరిధిలోని నిర్మాణాలను తొలగించారు. మొత్తం 28 రేకుల షెడ్లతో పాటు 78 కాంపౌండ్ వాల్స్‌ను అధికారులు కూల్చివేశారు.

వరంగల్ : భద్రకాళీ ఎఫ్‌టీఎల్‌లోని నిర్మాణాలను కూల్చివేస్తున్న అధికారులు

**వర్షాకాలంలో మునుగుడే..**

నగరంలో ప్రతి ఏడాది వర్షాకాలంలో భద్రకాళీ బండ్‌ను అనుకొని ఉన్న ప్రాంతాలు వరద నీటిలో మునుగుడు పరిపాటిగా మారింది. సంతోషిమాత కాలనీ, ఎన్‌టీఆర్ కాలనీల్లోని వందల గృహాలు ముంపు బారిన పడుతున్నాయి. వందలాది కుటుంబాలు వరద నీటిలో చిక్కుకుంటున్నాయి.

**రెసిడెన్షియల్ జోన్‌గా మార్చాలి**

కాశీబుగ్గ : వరంగల్‌లోని భద్రకాళీ చెరువు(హంటర్‌రోడ్డు) ఫోర్‌షేర్ బండ్‌ను నివాసితుల రెసిడెన్షియల్ జోన్‌గా మార్పు చేయాలని బండ్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మర్రి రవీందర్ డిమాండ్ చేశారు. హంటర్‌రోడ్డులో అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. కొన్నేళ్ల క్రితం ఇక్కడ ఇండ్లు నిర్మించుకొని నివాసముంటున్నామని, తమకు సడలింపు ఇవ్వాలని కోరారు. 1971 మాస్టర్ ప్లాన్ ప్రకారం ఎఫ్‌టీఎల్‌గా ఈ ప్రాంతాన్ని ఆమోదించారన్నారు. ఈ ప్రాంతాన్ని రెసిడెన్షియల్ జోన్‌గా మార్పు కోరుతూ పలుమార్లు ప్రభుత్వాలు, అధికారులకు విన్నవించామన్నారు. అయినా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుడా అధికారులు 9/99 నంబర్ డీపీలోని సర్వే నంబర్ 649లో ఉన్న భద్రకాళీ చెరువు ఫోర్‌షేర్ బండ్ ప్రాంతంలో 36 మందికి పట్టాలు మంజూరు చేశారని తెలిపారు. ఆ కుటుంబాలు 24 ఏళ్ల నుంచి నివాసముంటున్నాయన్నారు. ఈ ప్రాంతాన్ని వెంటనే రెసిడెన్షియల్ జోన్‌గా మార్చాలని కోరారు.

**బండ్ పక్కన డ్రైనేజీ నిర్మించాలి**

హనుమకొండ చౌరస్తా : భద్రకాళీ బండ్ పక్కన వరద ముంపు నివారణకు శాశ్వత డ్రైనేజీ నిర్మించాలని కోరుతూ నగరంలోని అభయాంజనేయ కాలనీ కమిటీ ప్రతినిధులు శనివారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డికి వినతిపత్రాలు అందించారు. కమిటీ అధ్యక్షుడు పెరుకారి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో కార్యదర్శి బోయిని పల్లి దేవేందర్‌రావు, సభ్యులు వారికి సమస్యలు వివరించారు. గతంలో వర్షపు నీరు, డ్రైనేజీ నీరు కాల్వల ద్వారా భద్రకాళీ చెరువులో కలిసి అక్కడ నుంచి మత్తడి ద్వారా బయటకు వెళ్లేదని, ప్రస్తుతం భద్రకాళీ బండ్ నిర్మించడంతో వరదనీరు వచ్చిన ప్రతిసారి జీడబ్ల్యూఎంసీ అధికారులు, సిబ్బంది అభయాంజనేయస్వామి కాలనీలోని ఇళ్లు, ప్రహరీలను కూల్చి వరద నీటిని మళ్లిస్తున్నారని తెలిపారు.

## అర్హులకే డబుల్ బెడ్ రూం ఇళ్లు

**పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, జూలై 20 : ఎంత మంది దళారులు వచ్చినా అర్హులైన వారికే డబుల్ బెడ్‌రూం ఇళ్లు డ్రా పద్ధతిలో ఇస్తామని, ఇప్పటికే కలెక్టర్ వద్ద లిస్టు ఉన్నదని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నియోజకవర్గ అభివృద్ధికి రూ.10 కోట్ల నిధులు కేటాయించారని, ఇందులో రూ.7 కోట్లకు ప్రొసీడింగ్‌లు తీసుకువచ్చి భద్రకాళీ ఆలయ మాఢవీధుల నిర్మాణ పనులు చేస్తున్నామన్నారు. తన హయాంలో జరిగే ప్రతి అభివృద్ధి, సంక్షేమం ఆధారాలతో ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచుతానన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్, రాంప్రసాద్, పోతుల శ్రీమాన్నారాయణ, విజయశ్రీ రజాలి, రామకృష్ణ పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా సీఎంఆర్ఎఫ్

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

హసన్‌పర్తి, జూలై 20 : పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ పథకం అండగా నిలుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హసన్‌పర్తిలోని టీటీడీసీ సమావేశ మందిరంలో శనివారం 55, 56, 65, 66 డివిజన్లకు చెందిన 80 మంది లబ్ధిదారులకు రూ.28లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదింటి బిడ్డను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం టీటీడీసీలోని మహిళా కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని సందర్శించారు. టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ శేఖర్‌రావు, కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకట్రాం నర్సింహారెడ్డి, ప్యాక్స్ చైర్మన్ ఉదయ్‌రెడ్డి, 66వ డివిజన్ అధ్యక్షుడు కిరణ్, మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి, శివరాంప్రసాద్, విజయ్ పాల్గొన్నారు.

రైతులకు చెక్కులు అందజేస్తున్న మార్నేని రవీందర్‌రావు

## నందనం సొసైటీని బ్యాంకుగా తీర్చిదిద్దాం

**టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు**

ఐనవోలు, జూలై 20 : నందనం సొసైటీని నాలుగేళ్లలో బ్యాంక్‌గా తీర్చిద్దిదామని నందనం సొసైటీ, డీసీసీబీ, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని డీసీసీబీ బ్రాంచ్‌లో సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు, సీఈవో సంపత్ ఆధ్వర్యంలో రైతులకు రుణమాఫీ చెక్కులు పంపిణీ చేశారు. నందనం సొసైటీ పరిధిలో క్రాప్‌లోన్ తీసుకున్న 41 మందికి రూ.25,86,917 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీలో 71 మందికి క్రాప్ లోన్స్ ఇవ్వగా 41 మంది రైతులకు మొదటి విడుతలో రుణమాఫీ వర్తించిదన్నారు. కార్యక్రమంలో సీఈవో సంపత్, డైరెక్టర్లు బుచ్చిరెడ్డి, కుమార్, పద్మ, ఏలేంద్ర, సంపత్‌రావు, డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ శ్రావణ్‌కుమార్, అధికారి ఉమేశ్ పాల్గొన్నారు.

## జంగా రాఘవరెడ్డికి టీఎన్జీవోల సన్మానం

రాఘవరెడ్డిని సన్మానిస్తున్న టీఎన్జీవోలు

హనుమకొండ, జూలై 20 : తెలంగాణ స్టేట్ ఆయిల్ సీడ్స్, గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డిని జిల్లా టీఎన్జీవో నేతలు సన్మానించారు. శనివారం హైదరాబాద్‌లో రాఘవరెడ్డిని యూనియన్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్, మొయిజ్, లక్ష్మీప్రసాద్, రాజేశ్‌ఖన్నా, రియాజ్, నాగరాజు, సదయ్య, సురేందర్ పాల్గొన్నారు.

## దామెరలో రైతుల కోసం హెల్ప్‌డెస్క్

దామెర, జూలై 20 : మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణమాఫీలో రైతుల సందేహాలను నివృత్తి చేసేందుకు అధికారులు హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఏవో శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు వారి పట్టాదారు పాస్ పుస్తకం, రేషన్‌కార్డు జిరాక్సులను హెల్ప్ డెస్క్‌లో అందించాలని కోరారు. వివరాలకు 7288878489లో సంప్రదించాలన్నారు.

## శాశ్వత పనులు చేపట్టండి

**తాత్కాలిక డ్రైన్ పనులను అడ్డుకున్న 13వ వార్డు ప్రజలు**

పరకాల, జూలై 20 : శాశ్వత డ్రైన్ పనులు చేపట్టే వరకు తాత్కాలిక పనులు చేపట్టొద్దంటూ స్థానికులు పరకాల మున్సిపల్ కమిషనర్‌ను అడ్డుకున్నారు. వర్షాల నేపథ్యంలో 13, 14వ వార్డుల పరిధిలో వరద నీరు పోయేందుకు మున్సిపల్ సిబ్బంది శనివారం తాత్కాలిక డ్రైన్ పనులను చేపడుతున్నారు. ఈ క్రమంలో 13వ వార్డుకు చెందిన స్థానికులు అక్కడికి చేరుకుని పనులను అడ్డుకున్నారు. తమ కాలనీలో సీసీ రోడ్డు వేసి రోజులు గడుస్తున్నా డ్రైన్ నిర్మాణం చేపట్టడంలో అధికారులు, పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాశ్వత డ్రైన్ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు పనులను చేపట్టొద్దని మున్సిపల్ కమిషనర్ నర్సింహను ప్రజలు నిలదీశారు. దీంతో అధికారులు పనులు ఆపి, వెళ్లిపోయారు.

## 'గ్రామానికి ఐదు వేల మొక్కలు నాటాలి'

కమలాపూర్, జూ లై 20 : మండలంలోని ప్రతి గ్రామంలో ఐదు వేల మొక్కల చొప్పున నాటాలని డీఆర్డీవో నాగపద్మజ ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పండ్లతోటల పెంపకం, మల్బరీ, టేకు, యూకలిప్టస్, మలబార్ నీమ్, డ్రాగన్‌ఫ్రూట్, నిమ్మ, దానిమ్మ, మునగ, మామిడి తోటల పెంపకం చేపట్టేందుకు రైతులను ప్రోత్సహించాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో బాబు, ఏపీవో రమేశ్, ఏపీఎం నారాయణ పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో మోసం.. యువకుడిపై కేసు

మడికొండ, జూలై 20 : ప్రేమ పేరుతో యువతిని మోసం చేసిన యువకుడిపై శనివారం కేసు నమోదైంది. సీఎం ప్రతాప్ కథనం ప్రకారం.. భట్టుపల్లి గ్రామానికి చెందిన నేతకాని ఉదయ్ (22) అదే గ్రామానికి చెందిన యువతని పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి పలుమార్లు లైంగికదాడి చేశాడు. ప్రస్తుతం పెళ్లి చేసుకోమంటే తప్పించుకుని తిరుగుతున్నాడు. యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు యువకుడిపై కేసు నమోదు చేశారు.

## నేడు తాగునీటి సరఫరా బంద్

వరంగల్, జూలై 20 : హనుమకొండ ప్రాంతంలోని వికాస్ నగర్, భవానీ నగర్ జంక్షన్‌లో జరుగుతున్న 500 డీఐ పైప్‌లైన్ లీకేజీ మరమ్మతులు జరుగుతున్న నేపథ్యంలో ఆదివారం తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు బల్దియా ఈఈ రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బాలసముద్రం, అడ్వకేట్ కాలనీ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

## ముద్రా క్రమంలో భద్రకాళీ

**నేడు శాకంబరీ అలంకరణ**

వరంగల్, జూలై 20 : భద్రకాళీ శాకంబరీ నవరాత్రోత్సవాల్లో భాగంగా 15వ రోజు శనివారం నిత్యాహ్నికం పూర్తి చేసిన అనంతరం భద్రకాళీ అమ్మవారిని కాళీ క్రమం అనుసరించి ఉదయం ఉత్సవమూర్తుల్లో ఇచ్ఛాశక్తిని మాత్రా మాతగా, షోడష క్రమాన్ని అనుసరించి సాయంత్రం జ్ఞాన శక్తిని జ్వాలా మాలినీ మాతగా అలంకరించారు. భద్రకాళీ అమ్మవారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. కాగా, ఆదివారం అమ్మవారు శాకంబరీ అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈవో శేషుభారతి, ప్రధాన అర్చకుడు శేషు ఆధ్వర్యంలో మహబూబాబాద్‌కు చెందిన లక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితికి చెందిన సుమారు 3 వేల మంది అమ్మవారి అలంకరణకు కూరగాయలు, పండ్లు తీసుకుని ర్యాలీగా ఆలయానికి తరలివచ్చి సమర్పించారు. అలాగే, ఆదివారం భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండడంలో పోలీసులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయం వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఎల్‌బీ కాలేజీ గ్రౌండ్‌లో వాహనాలు పార్కింగ్ చేసి అమ్మవారి దర్శనానికి రావాలని పోలీసులు తెలిపారు.

## జిల్లా వర్షపాతం 16.3 మి.మీ

హనుమకొండ, జూలై 20 : జిల్లాలో శనివారం 16.30 మిల్లీమీటర్ల సరాసరి వర్షపాతం నమోదైంది. అత్యధికంగా ఆత్మకూరు మండలంలో 24.50 మిల్లీమీటర్ల వర్షపాతం, అత్యల్పంగా వేలేరు మండలంలో 8.0 మిల్లీమీటర్లుగా నమోదైంది. అలాగే భీమదేవరపల్లి మండలంలో 8.50 మిల్లీమీటర్లు, ఎల్కతుర్తిలో 14.4, కమలాపూర్‌లో 24.1, హసన్‌పర్తిలో 22.6, ధర్మసాగర్‌లో 12.2, కాజీపేటలో 13.0, హనుమకొండలో 18.7, ఐనవోలులో 10.1, పరకాలలో 15.6, దామెరలో 23.3, శాయంపేటలో 17.9, నడికూడలో 15.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారిక గణాంకాలు తెలుపుతున్నాయి.

## గంజాయి విక్రేతల అరెస్టు

నయీంనగర్, జూలై 20 : ముగ్గురు గంజాయి నేరస్తులను పోలీసులు అరెస్టు చేశారు. కేయూ సీఐ సంజీవ్ కథనం ప్రకారం.. కేయూసీ జంక్షన్‌లో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో కేయూ ప్రహరీ వద్ద మంద సాయిగణేశ్, ఇనుగాల సన్నీ, దుంపేటి రాకేశ్ గంజాయి సేవిస్తుండడాన్ని గమనించి పోలీసులు వారి వద్దకు వెళ్లారు. ఇద్దరు యువకులు పారిపోయారు. వారి వెంబడించి పట్టుకుని 1.2కిలోల గంజాయి, రూ.30వేలు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. వారిని పట్టుకున్న ఎస్సై రాజ్‌కుమార్, రామ్‌చరణ్, సిబ్బంది సారంగపాణి, శ్యామ్‌రాజ్, రజినీకుమార్, సతీశ్ కుమార్‌ను సీఐ అభినందించారు.

## కారు ఢీకొని మహిళ మృతి

మడికొండ, జూలై 20 : మడికొండలోని ఆర్ఎన్ఆర్ గార్డెన్ సమీపంలో కారు ఢీకొని మహిళ అక్కడికక్కడే మృతిచెందింది. మడికొండ సీఐ ప్రతాప్ కథనం ప్రకారం.. మడికొండకు చెందిన కనుకుంట్ల స్వప్న(40) ఆర్ఎన్ఆర్ గార్డెన్ సమీపంలో రోడ్డు దాటుతుండగా జనగామ నుంచి హనుమకొండ వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో స్వప్న అక్కడికక్కడే మృతి చెందగా, రాజయ్య వాహనం ఆపకుండానే వెళ్లిపోయాడు. ఘటనా స్థలానికి సీఐ ప్రతాప్ చేరుకుని మృతదేహాన్ని ఎంజీఎం దవాఖానకు తరలించారు. అలాగే, మడికొండ చౌరస్తాలో బస్సు దిగుతుండగా జారిపడి ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. జనగామ డిపో పల్లె వెలుగు బస్సు హనుమకొండ వెళ్తుండగా నర్మెట మండలానికి చెందిన ప్రయాణికుడు బరిగెల మల్లేశ్ మడికొండలో దిగే ప్రయత్నం చేయగా బస్సు కదిలింది. ఈ ప్రమాదంలో అతడికి గాయా